




ఎంపి 'వేమిరెడ్డి'ని కలిసిన 'ఎన్‌జిఒ' నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జిల్లా ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకష్ణ, సంయుక్త కార్యదర్శి కడెం రాజేంద్ర ప్రసాద్, నగర అధ్యక్షులు చిలకా రామకష్ణా రెడ్డి, కోశాధికారి సురేష్,ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



ఎంపి 'వేమిరెడ్డి'ని సన్మానిస్తున్న నాయకులు

మా జీవితాలు బూడిదపాలు చేస్తారా..!

○జెన్కో అధికారులను నిలదీసిన రైతులు
○350 ఎకరాల్లో బూడిద మేటలు
○గండిని పరిశీలించిన వివిధ రాజకీయపార్టీల నేతలు

"మా కున్నది ఒకటి.. రెండు ఎకరాలు భూమి...ఇప్పుడు బూడిద మేటలు వేశాయి.. ఆ భూమి మీద ఆదారపడి బ్రతుకుతున్నాం.. ఇప్పుడు మేం ఏం చేయాలి.. ఎలా బతకాలి " అంటూ రైతులు ఎపి జెన్కో అధికారులను నిలదీశారు. శనివారం రాత్రి ముత్తుకూరు మండలం, నేలటూరు వద్ద ఎపి జెన్కో యాష్‌పాండుకు భారీ గండిపడింది. ఆ బూడిద, నీరు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు, రొయ్యల గుంటలను ముంచేసింది. సుమారు 350 ఎకరాల్లో బూడిద మేటలు వేసినట్లు తెలిసింది. ఆదివారం ఉదయం సిపిఎం, టిడిపి, వైసిపి నేతలు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. రైతులకు న్యాయం చేయాలని, పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెన్కో అధికారులు మాత్రం స్పష్టమైన హామీ ఏమీ ఇవ్వలేదు. రైతులు, చుట్టుపక్కల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



గండిని పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ సోమిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నాయకులు మాదాల వెంకటేశ్వర్లు తదితరులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ముత్తుకూరు మండలం, నేలటూరు వద్ద దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎపి జెన్కో)లో శనివారం రాత్రి పడమర వైపు యాష్-పాండుకు భారీ గండిపడింది. గతంలోనూ ఒకసారి గండిపడగా పూడ్చి వేశారు. 300 ఎకరాల్లో ఉన్న ఈ యాష్‌పాండ్‌ను 16 అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో బండ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండు సపోర్టు బండలు ఏర్పాటు చేశారు. టిడిపి, వైసిపి ప్రభుత్వ సమయంలో దీనిని నిర్మించారు. స్థానిక నేతలు దీని నిర్మాణానికి అవరమైన మట్టి, గ్రావెల్, కాంట్రాక్టు తీసుకొని నిర్మించినట్లు సమాచారం. ఈ బండ్ మొత్తం నాసిరకంగా ఉందని, ఆ ప్రాంత రైతులు అనేక సంవత్సరాల నుంచి ఆందోళన చేస్తున్నారు. ప్రతి రోజు 160 మెగావాల్ట్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. బొగ్గు కాలిన తర్వాత బూడిద నీరు కలిసి యాష్ పాండ్‌లోని పైపుల ద్వారా చేరుతోంది. నీరు వెళ్లడానికి ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాల్సి ఉంది. అది జరగడం లేదు. ఏన్నో రోజులుగా నీరు నిల్వ ఉండడంతో భారీగా పెరిగి పరమడ వైపుకు కోతకు గురైంది. 16 అడుగుల ఎత్తు, 20 అడుగులు వెడల్పు ఉన్న ఈ బండ్ సుమారు 30 అడుగుల మేర గండి పడింది. రాత్రంతా చుట్టుపక్కల పొలాలు, రొయ్యల గుంటను ముంచేసింది. సుమారు 350 ఎకరాల్లో బూడిద మేటలు వేసి నట్లు సమాచారం. రాత్రి గండిని పూడ్చుకోవడానికి వీలుకాకపోవడంతో ఆదివారం ఉదయం అధికారులు ట్రాక్టర్లు ద్వారా మట్టి తీసుకొచ్చిన పక్కన మరో కట్ట ఏర్పాటు చేస్తున్నారు.



జెన్కో అధికారులను నిలదీస్తున్న రైతులు

వ్యవసాయం ప్రశ్నార్థకమే..

ఎపి జెన్కో నిర్వహిస్తున్న యాష్ పాండ్‌కు పడమర వైపు గండిపడడంతో దిగువన ఉన్న సుమారు 350 ఎకరాల్లో బూడిద మేటలు వేశాయి. ఇప్పుడు రైతులు ఈ భూముల పరిస్థితిపై ఆందోళన చెందు తున్నారు. ఇక్కడ పంట దిగుబడి జరగదని తెలుస్తోంది. యాష్‌పాండ్‌లో కెమికల్స్ కలిపి ఉండడంతో వ్యవసాయం సాగదని తెలుస్తోంది. మరో ఐదేళ్ల వరకు పంట దిగుబడి రాదని కొందరు చెబు తుండగా, భవిష్యత్ లోనూ పంటని ాగు సాగదని వ్యవసా య శాస్త్రవేత్తలు చెబు తున్నారు. వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేయాల్సి ఉంది. శాస్త్రీయంగా పరిశీలించి రైతులకు చెప్పాల్సిన అవసరముంది. ఆదివారం ఉదయం స్థానిక శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వైసిపి నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జెన్‌కో అధికారులతో మాట్లాడుతూ గండిని పూడ్చడంతోపాటు,బూడిద మేటలు తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్‌తో మాట్లాడిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌తోపాటు, ఆపార్టీ ప్రతినిధులు అక్కడ పరిశీలన చేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, బండను శాశ్వతం నిర్మించాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణ జరిపించాలని కోరారు. రైతులకు రూ 3 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఐదు నెలల నుంచి రైతులు హెచ్చరిస్తున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దెబ్బతిన్న రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారు.

మేం ఎలా బతకాలి..!

వి. లక్ష్మయ్య

మేం చిన్న చిన్న రైతులం ఇప్పుడు యాష్‌పాండుతోపాటు, బూడిత ఇతర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వాలు పట్టిం చుకోవడం లేదు. నేలలూరు, నేలటూరు పాళెం, హరిజనవాడ, మసునూరి వారిపాళెం, మామిడిపూడి, కుమ్మరపాళెం, తైరుదెబ్బ, నేలటూరు సంగం ప్రాంతాల్లో ప్రజలు ,రైతులు ఇబ్బందులు పడుతున్నాం.. ఇలాగే ఉంటే భూముల తోపాటు, మేం దెబ్బతినిపోతాం, బకింగ్‌హం కెనాల్‌లో బూడి వది లేస్తున్నారు. పిల్లలు చేపల వేటకు వెళ్తే దిగబడిపోతుంది.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

నాశిరకంగా 'యాష్‌పాండ్' నిర్మాణం

కట్ట తెగిన ఘటనపై న్యాయ విచారణ చేపట్టాలి
బాధిత రైతులకు పరిహారం అందజేయాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు :ముత్తుకూరు మండలం, పైనాపురం సమీపంలో ఎపి జెన్కో యాష్ పాండ్ నిర్మాణ పనులు నాశిరకంగా చేపట్టడం వల్లనే కట్టకు గండి పడిందని, కట్ట తెగిపోయిన ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించడం తోపాటు బాధిత రైతులకు పరిహాం అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. ఎపి జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి యాష్‌పాండ్ కట్ట తెగిపోయిన ప్రాంతాన్ని ఆదివాం సిపిఎం జిల్లా కమిటీ బృందం పరిశీలించింది. అనంతరం నెల్లూరు లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ ఎపి జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసే సమయంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో యాష్ పాండ్ నుంచి బకింగ్ హాం కెనాల్ వరకు కాంక్రీట్ కెనాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారన్నారు. ఊరుకు మధ్యలో పంటపొలాల్లో ఏర్పాటు చేసిందన్నారు. ఎపి జెన్కో యాష్ పాండ్‌కు సంబంధించిన కట్ట శనివారం సాయంత్రం తెగిపోవడంతో సుమారు 300 ఎకరాల్లో బూడిదతో కూడిన నీరు చేరిందన్నారు. మిట్టపాళెం, ముసునూరురిపాళెం ప్రాంతానికి చెందిన మత్స్యకారులు సాగుబడి చేసే భూముల్లో, పంటసాగుబడి చేసే రైతుల భూముల్లో బూడిద మేట వేసిందన్నారు. అక్కడ రెండేళ్ల పంటలు సాగయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతులకు సంబంధించి ఒక ఎకరా భూమికి రూ.3లక్షల వంతున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాఉ. రోయ్యలు, చేపలు పెంపకం చేస్తున్న రైతులు ఈ ఘటనతో భారీగా నష్టపో యారన్నారు. ఎపి జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి నిర్మించిన పైప్ లైన్ తుప్పుపట్టి దెబ్బతినడం వల్ల ఇప్పటికే పలు మార్లు ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ కట్ట నిర్మాణ పనుల్లో ఎక్కువ శాతం బూడిద వినియోగించి నామమాత్రంగా గ్రావెల్ , బంకమట్టి వినియో గించారన్నారు. నిర్మాణ పనులు నాశిరకంగా జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రమాదాల చోటు చేసుకుంటాయని రైతులు ప్రభుత్వం దృష్టికి పలు మార్లు తీసుకెళ్ళినా స్పందించలేదన్నారు. ఈ ఘటనలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ఈ ప్రమాదంపై కలెక్ట్ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యకార కుటుం బాలకు నష్టపరిహారం అందజేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన అనేక నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా జరిగాయని, అందుకు నిదర్శనమే ఎపి జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన యాష్‌పాండ్ కొట్టుకు పోవడమన్నారు. ఈ ఘటన వల్ల రైతాంగానికి తీరని నష్టం జరిగిందన్నారు. బూడిదతో నిర్మించడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. నష్టపోయిన మత్స్యకారులను, రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకొనేందుకు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ముత్తుకూరు మండలం సిపిఎం కార్యదర్శి గడ్డం అంకయ్య మాట్లాడుతూ సముద్రానికి దగ్గరగా ఈ యాష్ పాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. అందుకు విరుద్ధంగా గ్రామం మధ్యలో యాష్‌పాండ్ నిర్మించారన్నారు. ఫలితంగా తరచూ ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందజేయాలని, యాష్‌పాండ్ పైపు లైను, కట్ట నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన నాణ్యాతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నాయకులు గోగుల శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

చిన్నారులకు 'ఇంటూరి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం గ్రామానికి చెందిన నల్లూరి కిరణ్ కుమార్, చైతన్యలక్ష్మి దంపతుల కుమారులు మహావీర్, జై వీర్ పంచెకట్టు వేడుకలు కందుకూరు పట్టణంలోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగాయి. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిన్నారులకు ఆశీర్వచనాలు అందజేశారు.కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఉన్నారు.



పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంపిడిఒ బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం మండపం పంచాయతీ ఎంపిడిఒ పారిశుధ్య పనులు పరిశీలించారు. ఎంపిడిఒ బాలాజీ మాట్లాడు తూ పారిశుధ్య పనులపై ప్రభు త్వం ప్రత్యేక దష్టి పెట్టిందన్నారు పంచాయతీ ఇంచార్జి విస్తరణ అధికారి గీతా కుమారి, డిఆర్పీ శ్రీ విద్య, పంచాయతీ కార్యదర్శి గ్రంధి శ్రీనివాసులు ఉన్నారు.

బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ మంజూరులో మోసం

న్యాయ పోరాటం చేసిన బాధితుడు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బిల్డింగ్ నిర్మాణం కోసం అవసరమైన ప్లాన్ అప్రూవల్ విషయంలో మో సం చేసిన నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటి (నుడా) లైసెన్స్ కెకెఆర్ ప్రాజెక్టుపై కేసు నమోదు చేయాలని కోర్టు పోలీసులను ఆదేశించింది. వివారల మేరకు విజయవాడకు చెందిన యరగర్ల వాసు నెల్లూరు రూరల్ మండలం గుడిపాల్లిపాడు గ్రామంలో కొను గోలు చేసిన ఇంటి స్థలంలో భవన ర్మాణం కోసం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ప్లాన్ అప్రూవల్ కోసం మండలంలోని నరుకూరుకు చెం దిన నుడా లైసెన్స్ కెకెఆర్ ప్రాజెక్టు నిర్వాహకుడు పాకం కిరణ్ కుమార్ ను 10.03.2022న కలిసి కోరారు. ఆ మేరకు కెకెఆర్ ప్రాజెక్టు ఓనర్ కిరణ్ కుమార్ అడిగిన మేరకు ప్లాన్ అప్రూవల్ కోసం కట్టాల్సిన ఫీజు రూ.1,42,653తో పాటు ప్లాన్ అప్రూవల్ చేయించేందుకు కిరణ్ కుమార్‌కు దరఖాస్తు దారుడు యరగర్ల వాసు రూ.10 వేలు చెల్లించారు. అప్పటి నుంచి కెకెఆర్ ప్రాజెక్టు యజమా ని కిరణ్ కుమార్ పత్తాలేకుండా పోయాడు. ఈ నేపథ్యం లో బిల్డింగ్ ప్లాన్ కోసం బాధితుడు యరగర్ల వాసు ఎన్‌ఎంసి అధికారులను కలిశారు. ప్లాన్ అప్రూవల్ కోసం యరగర్ల వాసు నుంచి సేక రించిన మొత్తాన్ని కెకెఆర్ ప్రాజెక్టు ఓనర్ కిరణ్ కుమార్ ప్రభుత్వానికి చెల్లించలేదని తెలుసుకొని నివ్వరపోయాడు. దీంతో బాధి తుడు యరగర్ల వాసు తనకు న్యాయం చేయాలని కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అధారిటీ (సీడీఎంఏ, విజయవాడ), నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నుడా చైర్మన్‌కు, స్పందన ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశాఉ. స్పందన లేకపోవడంతో వాసు కోర్టును ఆశ్రయి ంచాడు. ఈ నేపథ్యంలో కె కెఆర్ ప్రాజెక్టు నిర్వాహకుడు కిరణ్ కుమార్ పై కేసు న మోదు చేయాలని నెల్లూరు నగర్ 5వ పట్టణ పోలీ సులను ఆదేశించింది. కెకెఆర్ ప్రాజెక్టు నిర్వాహకుడు కిరణ్ కుమార్ టీడీపీకి చెందిన ఓ సీనియర్ నాయకుని కుమారుడు కావడంతో ఈ ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

రైతులకు పరిహారం.. బాధ్యులపై చర్యలు..

విద్యుత్ శాఖా మంత్రి 'గొట్టిపాటి' ప్రకటన

ముత్తుకూరు మండలం, ఎపి జెన్కో బొగ్గు ఆధారిత థర్మల్ కేంద్రం వద్ద శనివారం యాష్ పాండ్ (బూడిద నీటి చెరువు) కు పడిన గండి పూడ్చేందుకు చేపట్టిన మరమ్మత్తు చర్యలు వేగవంతం చేయడంతోపాటు సాధారణ పరిస్థితి తీసుకు వచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎపి జెన్కో అధికారులను ఆదేశించారు. ఈ సంఘటన కు సంబంధించి ఆదివారం ఆయన ఎపి జెన్కో ఎండీ చక్రధర్ బాబుతో ఆయన మాట్లాడారు. యాష్ పాండ్ తెగిపోవడం వల్ల పొల్లాలో నీరు చేరి నష్టం జరిగిన రైతుల పొలాలకు సంబంధించి సమగ్ర సర్వే జరిపి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. ఘటనపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మంత్రి 'గొట్టిపాటి'



ఎంపి వేమిరెడ్డిని కలిసిన టిడిపి నాయకులు మోషే

పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించండి

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి - 2019 సంవత్సరంలో ప్రభుత్వాన్ని కోల్పోయిన తర్వాత పార్టీకి అండగా నిలిచి 2024లో అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి పార్టీ , ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో అవకాశం లభించేలా చూడాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆదివారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో మోషేతో పాటు కందుకూరు నియోజకవర్గం ఎస్‌సి సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర ఉన్నారు.



హెల్త్ ఆఫీసర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు : విడవలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఏటూరి జయశ్రీని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. ఆదివారం ఈ కార్యక్రమం వనంతోపు సెంటర్ లోని ఓ ప్రయివేట్ భవనంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం హంస అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, గౌరవ మహిళా అధ్యక్షురాలు ఆర్ ఇందిర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మున్వర్ సుల్తానా, ఎపి హంస జిల్లా జాయింట్ సెక్రెటరీ ఉమామహేశ్వర్, బుచ్చి అసోసియేట్ ప్రెసిడెంట్ నారే. రవిచంద్ర, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రవీంద్ర, నాయకులు సుధాకర్, లక్ష్మణ్ ఉన్నారు.

'శ్రీ వివేకా'లో జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని ఒవి రోడ్డులోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వాఇ శ్రీ వివేక డిగ్రీ కాలేజీలో ఆదివారం టెక్ మహీంద్రా, సదర్లాండ్, టెలి పెర్ఫార్మెన్స్, మొదలగు కంపెనీల వారిచే మెగా జాబ్ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కం రావు మాట్లా డుతూ కందుకూరు వంటి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించుట కోసం ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల విద్యార్థులకే కాకుండా కంద ుకూరు చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషమన్నారు. మొత్తం 54 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యాఉ. బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,ఇన్చార్జ్ శ్రీనివాసులు,మహేష్ ఉన్నారు.



చిరుద్యోగులపై వేధింపులను నివారించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కందుకూరు :

సిఐటియు ఉలవపాడు ,వలేటివారిపాలెం మండల కమిటీల సమావేశం ఆదివారం కందుకూరు యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్. డి గౌస్ భాషా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారౌలోకి వచ్చిన తర్వాత చిరు ఉద్యోగులైన అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ స్వీపర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల పై గ్రామస్థాయిలో వేధింపులు జరుగుతున్నాయన్నారు. వీటిని నివారించాలన్నారు. సిఐటియు వలేటివారి పాలెం మండల కార్యదర్శి సాదు. చెన్నకేశవులు ,అంగన్వాడి యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్ వాకా.లతా రెడ్డి,(ఉలవపాడు ప్రాజెక్టు)ఆశా వర్కర్స్ యూనియన్ వలేటివారిపాలెం పీహెచ్ సి లీడర్ ఎస్. కే నూర్జహాన్, పి టి పి స్టాఫ్ అండ్ యూనియన్(సీఐటీయూ) మాజీ కార్యదర్శి చిమటా శ్రీను వాసులు, భవననిర్మాణ కార్మిక సంఘం వలేటివారిపాలెం మండల కార్యదర్శి నక్కా కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు దువ్వూరి జాన్,గడ్డం చంద్రకుమారి,లక్ష్మీ రాజ్యం,కె రమాదేవి ఉన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు జివిబి కుమార్

బిటిఎ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక జడ్‌పి సమావేశ మందిరంలో ఆదివారం బహుజన టీచర్స్ అసోసియేషన్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావులు పాల్గొన్నారు. బిటిఏ జిల్లా అధ్యక్షులు మణిసుబ్బు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బిటిఏ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి అన్ని సౌకర్యాలను, సమస్యలను తీరుస్తామనిహామీ ఇచ్చారు. తర్వాత పూలే అంబేద్కర్ సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలలంకరణ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మాట్లాడారు. కావలి మండల విద్యాశాఖ అధికారి గోవిందయ్య, బిటిఏ వ్యవస్థాపకులు నూకల పాటి రమణయ్య, బిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్‌మాట్లాడాఉ. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మోహన్ రావు, వ్యవస్థాపకులు ఫెర్డినాండ్ , అదనపు ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, రామకష్ణ మనోజ్ , లక్ష్మయ్య, మేరీ స్టెల్లా, రొట్టె వేంకటేశ్వర్లు, మల్లిఖార్జున, బ్రహ్మయ్య, రఘు, భాస్కరయ్య, రియాజ్, పెంచలప్రసాద్, ఖాజా రం తుల్ల, సురేష్, కష్ణా,శ్రీనివాసులు ఉన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -వలటివారిపాలెం : మండలంలోని అంకబోలాపురం రామచంద్రపురం గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ అనిల్ ఆధ్వర్యంలో ముమ్మరంగా జరిగాయి. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సైడ్ కాలవలో పూడికతీత చేపట్టారు. బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో రామచంద్రాపురం టిడిపి నాయకులు సిరిగిరి కొండారెడ్డి యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ పాల్గొన్నారు.





విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేరళలోని వయనాడ్ లో ప్రకతి వైపరీత్యాలు, వర్షాలు, వరదల కారణంగా చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ప్రజల వద్ద విరాళాలు సేకిరంచారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విరాళాలు ఇచ్చారు. సిపిఎం కార్యకర్తలు ఎస్‌ఏ గౌస్, ఎస్.కె మున్వర్ సుల్తానా ,ఎం పద్మ ,ఎం ప్రసాద్, డీఎం రాయుడు, గోనుగుంట శ్రీను పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి-ముత్తుకూరు

ముత్తుకూరులో ఆదివారం సాయంత్రం కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకునేందుకుగానూ సిపిఎం ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు రూ.10వేలు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డ అంకయ్య, సిపిఎం నాయకులు నక్క రాధయ్య, కే నాగరాజు, నక్క శ్యాంప్రసాద్, గోడ భాస్కర్, దుంపల ఏడుకొండలు, సిహెచ్ రవి, చీకరి ఆదిశేషయ్య, బద్వేల్ వెంకటేశ్వర్లు, పెద్దపూడి వెంకయ్య, ఎస్ కే సలాం, బ్రహ్మదేవి మోహన్ రావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, పోలయ్య వెంకయ్య, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



గణేష్ సేవామిత్ర మండలి వార్షికోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని గణేష్ సేవా మిత్రమండలి ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆగస్టు 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు పూజ కార్యక్రమాలు, పేదలకు నిత్యావసర వస్తువులు, మొక్కల పంపకాలు వృద్ధాశ్రమంలో కేక్ కటింగు, అన్నదానం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం సభ్యులు స్వచ్ఛందగ రక్తదానం కూడా చేశారు. అనంతరం సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్న వారికి మిత్రమండలి ఫౌండేషన్ ఆఫీసులో వర పరివార్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ ఎస్ మాధవి, పది రూపాయలు డాక్టర్‌గా పేరుగాంచిన 33 సంవత్సరాల నుంచి వైద్య రంగంలో విశేషాలు అందిస్తున్న పసుపులేటి రమేష్, పాత్రికేయ రంగంలో విశేష సేవలందిస్తున్న వారికి విశిష్ట సేవా పురస్కారాలతో పాటు సత్కరించారు. అనంతరం 15 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్న జిఎస్ఎం సేవకులు 50మందికి సేవ పురస్కారాలతో సత్కరించానరు. ఈ సందర్భంగా చైర్మన్ గాలి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత సేవలతో పేద ప్రజల పాలిట అండగా గణేష్ సేవా మిత్రమండలి ఉంటుందని 18 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలకు సహాయ సహకరలు ఆశీర్వదిస్తున్న వారందరికీ పేరుపేరునా హదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కోవూరు.రాజేష్, దండి.సుమన్, ప్రసాద్, పెంచలయ్య, పరందామయ్య, శ్రీకర్, వినయ్ శశాంక్, శ్రీనివాస్, సతీష్, గోపాల్, అవినాష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు గ్రామ పొంగళ్లు

ప్రజాశక్తి-బిట్రగుంట



కొండబిట్రగుంట గ్రామంలో ఆదివారం కనక దుర్గమ్మ పొంగళ్ళ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కొండ బిట్రగుంట టిడిపి సీనియర్ నాయకుడు రావి విజయ్‌యాదవ్ పిలుపు మేరకు గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సుఖ శాంతులతో అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని, ఎనిమిది సంవత్సరాలకొకసారి కనకదుర్గమ్మ పొంగళ్ళ వైభవంగా గ్రామస్తులు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, నాయకులు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, నాయుడు రాంప్రసాద్, తోట వెంకటేశ్వర్లు, చింతం బాబుల్ రెడ్డి, స్థానిక నాయకులు, రమేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పాలకీర్తి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బసి రెడ్డి, వాకా మహేష్ రెడ్డి, వాకా ప్రభాకర్ రెడ్డి, వాకా శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కావలి



హ్యాపీ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆముదాల దిన్నె గిరిజనులకు బిర్యాని ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఫనీబాషా మాట్లాడుతూ దాత అమరా స్వాములు సహకారంతో కావలి పట్టణ కొత్తబజారుకు చెందిన వారి తల్లి వీర్ల సుశీలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరుపేదల ఆకలి తీర్చడం ఎంతో అభినందనీయం అని దాత అమరా స్వాములు గారిని అభినందించారు. లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి మాట్లాడుతూ హ్యాపీ సేవాసంస్థ ద్వారా ఫనీబాషా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ సహాదారులు చేపూరి. ప్రభయ్య, సభ్యులు షేక్.జానీబాషా (పూల చానా) సయ్యద్. నౌషాద్ అలీ, సోమిశెట్టి. మాల్యాద్రి, తదితరులు సేవలందించారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కావలి



త్వరలో 50 సంవత్సరాలకు చేరుకున్న తమ మైత్రి ప్రస్థానానికి గుర్తుగా కావలి పట్టణంలో వందలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేయడం ప్రారంభించామని విశ్వోదయ మైత్రి బృంద సభ్యులు తెలిపారు. ఆదివారం కావలి పట్టణం శివార్లలోని మద్దూరుపాడు గ్రామంలో విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల 1981 సంవత్సరం బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు, 'అమ్మ పేరుతో ఓ మొక్క' కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బృంద సభ్యుడు, మాజీ రెడ్ క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, కల్యాణం బాబా ఆటోమిక్ రీసెర్చ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ రామమూర్తి, డాక్టర్ దూబగుంట రవికుమార్, పెరవలి సాయిబాబా, రోసిరెడ్డి, సత్యప్రసాద్, మణి కుమార్, ద్రోణదుల వెంకటరావు, సత్యనారాయణ, బాబురావు, నల్లూరు రవికుమార్, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక ఎంఎల్ఎను కలిసిన నాయకులు

ప్రజాశక్తి -వరికుంటపాడు



టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎంఎల్ఎ పల్లా శ్రీనివాసరావు యాదవ్ ని నెల్లూరు పార్లమెంట్ బిసి సెల్ సెక్రెటరీ అరవ రవీంద్ర యాదవ్ ఆదివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందున శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేస్తూ పంచాయతీ, ఎంపిటిసి ఎన్నికలకు కూడా భారీ మెజారిటీతో పార్టీని గెలిపించాలని వారు సూచించారు. అనంతరం విజయవాడ ఎంపి శ్రీ శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. టిడిపి నాయకులు అరవ వినోదయాదవ్ ఉన్నారు.


'సోమిరెడ్డి' ఆరోపణలు సరికాదు

ప్రజాశక్తి - వెంకటాచలం: సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన పై నిరాధారమైన ఆరోపణ చేయడం తగదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మనుబోలు మండల పరిధిలోని అక్కంపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయన వెంట ఉప సర్పంచ్ శ్రీహరి రెడ్డి, గ్రామస్తులు అంబటి శ్రీనివాసుల రెడ్డి, పూండ్ల శ్రీనివాసులు రెడ్డి దండు అమర్నాథ్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

నూతన విద్యుత్ పాలసీతో మేలు

విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్తు బిల్లుల భారం నుంచి వినియోగదారుడు విముక్తి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం 'పియం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన' అనే కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. జిల్లా ప్రజలు ఆ పథకం ద్వారా లబ్ధిపొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి.. ఎంత ఖర్చు అవుతుంది.. ప్రభుత్వం ఎంత మేరకు సబ్సీడీ అందజేస్తుందో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాటల్లో..

ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన' పథకం జిల్లాలో అమలు చేస్తున్నారా. ప్రభుత్వం సబ్సిడీ ఎంత మొత్తం అందజేస్తుంది. సౌర విద్యుత్తు ఎన్ని యూనిట్లు ఉచితంగా వినియోగించుకోవచ్చు..?

జవాబు. కేంద్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు యోజన పేరుతో రూ.75.021 కోట్ల నిధులతో సరికత్త పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ పథకంలో ఇళ్లపై సౌరశక్తి ఫలకాలు అమర్చుకొనేందుకు ఉత్సాహం ఉన్న వారికి, విద్యుత్తు ఉత్పాదన సామర్థ్యాన్ని బట్టి ఇంటికి రూ.30వేల నుంచి రూ.78వేల వరకు సబ్సీడీ ఇస్తుంది. అదే సమయంలో సౌరశక్తి ఫలకాల నుంచి ఉత్పాదన అయిన విద్యుత్తులో నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించుకోవచ్చు. మిగిలిన విద్యుత్తు ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ పథకం ద్వారా గృహాలకు విద్యుత్ వినియోగం సరాసరి నెలకు 150 యూనిట్లు ఉన్నవారు ఒక కిలో వాట్ నుంచి రెండు కిలో వాట్ వరకు సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకున్నట్లయితే వారికి రూ.30వేల నుంచి రూ.60వేల వరకు సబ్సిడీగా అందజేస్తారు. 150 నుంచి 300 యూనిట్లు విద్యుత్ వినియోగం గలవారు రెండు నుండి మూడు కిలోమీటర్ల సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ కెపాసిటీ పెట్టుకున్నచో రూ.60 వేల నుండి రూ.78వేల వరకు సబ్సిడీ పొందవచ్చు.

ప్రశ్న . పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకంలో లబ్ధి పొందాలంటే దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలి, దరఖాస్తుతోపాటు ఏయే పత్రాలు జత చేయాల్సి ఉంటుంది..?

జవాబు. ఆసక్తి కలిగిన ప్రజలు తమ దరఖాస్తును ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న పిఎం సూర్యఘర్, క్యూఆర్‌టిపిఎం సూర్యఘర్ అను రెండురకాల యాప్స్‌లో ఏదో ఒక డౌన్‌లోడ్ చేసుకోని దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు ఆరు నెలల విద్యుత్తు బిల్లులను జత చేయాలి. ఈ పథకం వ్యక్తిగత నివాస, సమూహ గృహ కామన్ సర్వీసులకు వర్తిస్తుంది. దరఖాస్తు సమర్పించి డిస్కమ్ క్లియరెన్స్ పొందిన తర్వాత వినియోగదారులు నమోదు చేసుకున్న విక్రేతల నుండి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. పని పూర్తయిన తర్వాత వినియోగదారుడు నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ అమర్చిన తర్వాత వినియోగ దారుడు పోర్టల్ లో బ్యాంకు ఖాతా వివరాలను అప్లోడ్ చేసుకోవాలి. సబ్సిడీ 30రోజుల్లోగా చెల్లించబడుతుంది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి అవసరమైన సుమారుగా పైకప్పు మీద 10 చదరపు మీటర్లు స్థలం ఉండాలి. ఒక కిలోవాటు రూఫ్ టాప్ కెపాసిటీ కోసం సుమారు మూడు నుండి నాలుగు ప్యానెల్లు ఒక మీటర్ వెడల్పు 1.6 మీటర్స్ ఎత్తు కొలతలతో అమర్చబడతా యి. వినియోగ దారులు పైకప్పు, పటిష్టతను ధృవీకరించాలి. పై కప్పుపై చెట్ల లేదా భవనాలు ఛాయలు పడుతున్నాయో లేదో తనిఖీ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న. విద్యుత్ బకాయిల పేరుతో వినియోగదారులను ఆన్‌లైన్ ముఠాలు మోసం చేస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో పలు ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ముఠా నుంచి వినియోగదారులను కాపాడేందుకు మీరు వారికి ఎటువంటి సలహాలు సూచనలు చేస్తున్నారు..?

జవాబు. మా సంస్థ నుండి మీ సర్వీసును డిస్ కనెక్షన్ చేస్తున్నామంటూ ఎటువంటి సందేశాలు పంపించాము. ఇటువంటి సందేశాలు సెల్ ఫోన్‌కు వచ్చిన వెంటనే వినియోగదారులు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ఒక పద్ధతి ప్రకారం మోసం చేయడమే లక్ష్యంగా చేసుకొని బ్యాంక్ అకౌంట్ లోని డబ్బులు దోచుకునే కొత్త రకం మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటమే అవసరం. అనధికారకంగా వచ్చే లింకులను ఓపెన్ చేయకుండా ఉండాలని, అనుమానం ఉన్నప్పుడు వెంటనే తమ కార్యాలయాలకు ఫిర్యాదు చేయడం మంచిది. అదే విధంగా ఏదో ఒక నెంబర్ నుంచి మీ కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామని ఎస్ఎంఎస్ రాగానే తమ సిబ్బందిని సంప్రదించి నిజానిజాలు తెలుసు కోవాలి. ఈ తరహా మోసాలు ఎక్కువగా ఉన్నాయని, వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి. జిల్లాలోని అధికారుల ను కూడా అప్రమత్తం చేశామని, అలాగే ప్రజలను చైతన్య పరిచేందుకు తాము వినియోగ దారులతో సమావే శాలు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న. విద్యుత్తు బిల్లుల చెల్లింపులు సులభతరం చేసేందుకు సంస్థ ఎటువంటి చర్యలు తీసుకుంది..?

జవాబు. వినియోగ దారులు తమ సర్వీసుకు సంబంధించిన విద్యుత్తు బిల్లును ఇంటి నుంచి క్యూ ఆర్ కోడ్‌తో విద్యుత్ బిల్లులు చెల్లింపులు చేసే విధంగా ఆధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. విద్యుత్ వినియోగదారులు ఇప్పటివరకు ఫోన్‌పే, జీపే, పేటిఎం వంటి చెల్లింపు సేవలను ఉపయోగించుకుని ఇంటి నుంచే విద్యుత్ బిల్లు చెల్లిస్తూ ఉన్నారు. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్ యాప్ లతో కరెంట్ బిల్లు చెల్లింపులను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎపిఎస్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగ దారులకు సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి క్యూఆర్ కోడ్‌ను తీసుకురావడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించుకుని విద్యుత్ బిల్లులను ఇంటి నుంచే మీ మొబైల్ తో స్కాన్ చేసి కట్టవచ్చును. క్యూఆర్ కోడ్ మీ మొబైల్ నుండి స్కాన్ చేయగానే 13 అంకెల సర్వీస్ నెంబర్ అడుగుతుంది. ఈ 13 అంకెల సర్వీస్ నెంబర్ ఎంటర్ చేసిన తరువాత క్యాప్చ ఉంటుంది క్యాప్చ ఎంటర్ చేసి సబ్మిట్ చేయగానే మీ సర్వీస్ డీటెయిల్స్ వచ్చును. మీ సర్వీస్ డీటెయిల్స్ చూసుకొని సబ్మిట్ బటన్ నొక్కగానే మీరు ఎంత చెల్లించవలసిన మొత్తం చూపిస్తుంది. ఆ మొత్తంను మీరు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వాలెట్, క్యాష్ కార్డ్స్, యుపిఐ, జీపే ద్వారా చెల్లించవచ్చును.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

కృష్ణారావు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-నెల్లూరు : పంచాయతీరాజ్ శాఖ ఆర్‌డబ్ల్యుఎస్‌లో 39ఏళ్ళు పని చేసి ఉద్యోగ విరమణ చేసిన మైసూరు కృష్ణారావుకు ఆదివారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఘన సన్మానం చేశారు. ఆయన జన విజ్ఞాన వేదికలో సభ్యులు కొనసాగారు. కార్యక్రమంలో మూలం రమేష్, విటపు బాలసుబ్రమణ్యం, ఎంవి రమణయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.



భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు జర్నలిస్టు కందికట్టు.నారాయణ వారి తండ్రి కందికట్టు. శంకరయ్య 16వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా బాలక్రిష్ణారెడ్డి నగర్లో పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ జర్నలిస్ట్ కందికట్టు.నారాయణ ఇంట్లో వారికి శాశ్వతంగా దూరమైన పెద్ద వారిని స్మరించుకుంటూ, పేదలకు వారి పేర్లమీద అన్నదానం చేయడాన్ని ఆనవాయితీగా మార్చుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దానిలో భాగంగానే ఆదివారం వారి తండ్రి కందికట్టు.శంకరయ్య జ్ఞాపకార్థంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాత జర్నలిస్టు కందికట్టు.నారాయణకి ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న జెవివి నాయకులు

జెవివి ప్లీనరీ సమావేశం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో ఆదివారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక "మధ్యంతర వార్షిక (ప్లీనరీ) సమావేశం" నిర్వహించారు. సమావేశంలో ప్రముఖ వైద్యులు, కావలి పట్టణ జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం సత్యాసత్యాల మధ్య పోరాటం జరుగుతుందన్నారు. బుద్ధిమంతులైన వారు ఏ పక్షం చేరాలో వారే నిర్ణయిం చుకోవాలని, యువత సభ్యులుగా చేరాలని, శాస్త్ర విజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను, ఛాందస్స భావాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆస్తికి వారసులైనంత ఈజీగా ఆశయాలకు వారసులు కాలేరని, ఏ కొద్దిమందికో పరిమితమైన శాస్త్రవిజ్ఞాన ఫలితాలను సామాన్య ప్రజలకు కూడా అందేటట్లు జె.వి.వి.సభ్యులు కృషి చేయాలని తెలియజేశారు. గత సంవత్సరం పట్టణ శాఖ నిర్వహించిన కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్ తన కార్యదర్శి నివేదికలో వివరించారు. కోశాధికారి టి.సుబ్బరామ శర్మ ఆర్థిక నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో జె.వి.వి. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జె.వి.వి. జిల్లా కార్యదర్శులు పాపిశెట్టి.జానకిరామ్, వేములపాటి.మాధవ, జె.వి.వి. జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, జె.వి.వి. ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, కందికట్టు.నారాయణ, సి.కల్లయ్య, కార్యదర్శులు సి.హెచ్.శారద, ఎస్.కె.ఖాదర్ భాషా, శ్రీకర్ల.వెంకయ్య, గాదిరెడ్డి.మురళీకృష్ణ, జె.వి.వి. సభ్యులు స్వర్ణలత, రాయపాటి. దిలీప్‌కుమార్, ఎస్.కె.ఖాదర్‌బీ, దామిశెట్టి. బాల సురేంద్రనాథ్, సి.హెచ్. వెంకట్రామయ్య (చవేరా), మండవ. వెంకటరమణయ్య, పి.భాస్కర్, కె.వి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంధ మహోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి



పట్టణంలోని ఖాదరీయ ఆస్థాన నుంచి ఆదివారం మేళా తాళాలతో ఫకీరుల బురుజులతో బృంద గానాలతో శ్రీ శ్రీ శ్రీ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఖాన్ సాహెబ్ దర్గాకు ప్రత్యేక పూల చాందిలతో గంధంతో ఆస్థాన నుంచి దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి సమాధులపై గంధలేహాన్ని సమర్పించారు. అనంతరం చదివింపులు చదివించి భక్తులకు గంధ ప్రసాదాలను పంచిపెట్టారు. అస్తానలో అన్నదానం కార్యక్రమం నిర్వహించి ముఖాముఖ పోటీలో ఖవాలి పాటలు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి. అధిక సంఖ్యలో రెండోరోజు కూడా అధిక సంఖ్యలో భక్తులు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అస్థాన అధ్యక్షుడు అహమద్ బాషా, మిఠాయిగిరి అహమద్, ఉస్మాన్ అలీ ఫరుద్దీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మకూరు'లో పూర్వ వైభవానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో మంత్రి పర్యటించారు. తొలుత మున్సిపల్ తాగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఆత్మకూరు అభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరుకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సుమారు 10యేళ్ల అనంతరం తన హయాంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చి, మంజూరు చేసిన మున్సిపల్ కార్యాలయంలో మంత్రిహోదాలో సమీక్ష నిర్వహించడం చాలా ఆనందంగానూ గొప్ప మధురానుభూతిగానూ ఉందన్నారు. తన హయాంలో ఆత్మకూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు సుమారు రూ.100 కోట్లతో తాగునీటి ప్రాజెక్టును నిర్మించి ప్రతిరోజు మంచినీటిని సరఫరా చేశామని, గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రస్తుతం రెండు రోజులకు కూడా నీళ్ల ఇవ్వలేక పోతున్నట్లు మంత్రి తెలిపారు. తాగునీటి ఎద్దడి లేకుండా ప్రతిరోజు నీటిని సరఫరా చేసేలా రూ.9.04 కోట్ల అమృత్ నిధులతో తాగునీటి పథకం అభివృద్ధి పనులు త్వరలోనే మొదలు పెడుతున్నట్లు తెలిపారు. దానికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవతో ఆత్మకూరు పట్టణంలో డ్రెయిన్లలో పూడికతీత పనులకు రూ.22.81 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే మురుగు నీటిని శుభ్రం చేసేందుకు ఐదు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.3.18 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మొత్తం రూ.12.80 కోట్ల రూపాయలతో ఆత్మకూరులో అభివృద్ధి పనులను త్వరలోనే మొదలుపెట్టేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రజలందరూ ఆనందపడేలా ఆత్మకూరులో నాలుగు లైన్ల రహదారి విస్తరణకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఆర్‌అండ్‌బి, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సంగంకు సంబంధించిన ఐటిఐను త్వరలోనే సంగంలోనే ఏర్పాటు చేసేందుకు కొందరు దాతలు భవనాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, ఆ మేరకు సంగంలోనే ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. ఆత్మకూరులోని ఎపి గురుకుల పాఠశాలలోని భవనాలను మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఆత్మకూరు నడిబొడ్డులో ఉన్న కొలగాని రామయ్య చౌల్ట్రీని కొందరు కబ్జా చేసి దుకాణాలు, మిద్దెలు, ఇల్లు నిర్మించి ఉన్నారని, వీటి తొలగింపునకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ చౌల్ట్రీకి సంబంధించి రికార్డులను పరిశీలించామని మంత్రి తెలిపారు. కొందరు పెద్ద కుటుంబాల వారు ఈ స్థలాలను ఆక్రమించి నిర్మించిన మిద్దెలను తొలగిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్‌డిఒ మధులత, మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, కమిషనర్ ఫజిలుల్లా, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇన్‌ఛార్జి మురళీకృష్ణ, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఎల్ఐసిలో జిఎస్‌టి తొలగించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జీవిత బీమా, వైద్య బీమాలపై జిఎస్‌టి తొలగించాలని అధ్యక్షులు కె.రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం బుచ్చిరెడ్డిపాళెం సిఐటియు కార్యాలయంలో ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాధ్యతలను తప్పుకుంటుందన్నారు. ప్రభుత్వం విధించే ట్యాక్స్ వల్ల ఏజెంట్లతోపాటు పాలసీ హోల్డర్లు కూడా నష్టపోతున్నారన్నారు. ఏజెంట్లకు చెల్లించే కమీషన్‌ను తగ్గించరాదన్నారు. ఉద్యోగులకు ఇచ్చే విధంగా సిఐఎస్‌ను ఏజెంట్లకు కూడా అమలు చేయాలన్నారు. ఏజెంట్లకు ఇచ్చే గ్రాట్యూటీని రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ 80 సంవత్సరాలు వరకు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎన్.సుబ్రహ్మణ్యం, ఎం.నరసింహారావు కె.నరసింహులు, నవీన్‌కుమార్, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ మల్లికార్జున, తదితరులున్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ట్యాబ్‌ల వినియోగంపై చర్చ జరగాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల దగ్గర ఉన్న ట్యాబ్‌ల వినియోగంపై చర్చలు జరగాలని పిఆర్‌టియు అధ్యక్ష కార్యదర్శులు డి.వెంకటరాజు, నాటకం తిరుమలయ్య తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్ ఇచ్చిందని, ఇప్పుడు 9,10 తరగతి విద్యార్థుల దగ్గర ఉన్నాయన్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో, ఉపాధ్యాయులకు బయటకు చెప్పుకోలేని సమస్యలు వస్తున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి సదరు ట్యాబులను వెనుకకు తీసుకొని విద్యార్థుల జీవితాలను కాపాడాలన్నారు.



వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కె రన్


ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సర్జన్ రాజ్, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, ఫౌండర్ మాజీ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కప్పరాళ్ల తిప్ప గ్రామం ఏకలవ్య విగ్రహం వరకు 3కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 11 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాలు వయస్సు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, రైల్వే డాక్టర్ ప్రభాకర్ రాజు, స్టేషన్ మాస్టర్ ఎస్,ఎస్, మీనా, డాక్టర్లు కొర్ర చంద్రశేఖర్, విజయేంద్ర, చలపతిరావు, ఎస్ఆర్‌కె స్కూల్ కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీహరిబాబు, ఎంకెఎస్ కరస్పాండెంట్ మనోహర్ నాయుడు పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పి.జీవన్ కుమార్, సత్యం, మన్యం శ్రీనివాసులు, మురళి, శేఖర్, శ్యాంసుందర్, జిలాని, రమణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు, జర్నలిస్టులు, క్రీడాకారులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఆగిన సోమశిల హైలెవల్ కెనాల్ పనులు

- పడమటినాయుడుపల్లి రిజర్వాయర్ పనుల ఊసేలేదు
- పరిహారం కోసం గ్రామస్తుల ఎదురు చూపులు..

ప్రజాశక్తి-మర్రిపాడు



మెట్టప్రాంత మండలాలకు తాగు, సాగు నీరందించేందుకు అప్పటి ప్రభుత్వంలో ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ కొన్ని మండలాలకు సోమశిల జలాశయం ప్రాజెక్ట్ వర ప్రసాదినిగా మారింది. నిర్ణీత గడువుకు పనులు పూర్తయి ఉంటే మెట్ట ప్రాంతవాసులకు తాగు, సాగునీటి ఎద్దడి తీరి సుభిక్షంగా ఉండేది. అయితే శిలాఫలకం వేసి సంవత్సరాలు గడిచినా ఇప్పటికి 60శాతం పనులు పూర్తికాలేదు. మొదటి విడతలో పూర్తి కావాల్సిన రిజర్వాయర్ పనులు నిలిచిపోగా, రెండవ ఫేజ్-2లో రాజర్వాయర్ పనులు జరుగుతుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ల నిర్మాణాలలో భాగంగా మొదట పడమటి నాయుడు పల్లిరిజర్వాయర్ పనులు మొదలు కాక నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. భూసేకరణ సమస్య ప్రధాన అడ్డంకిగా మారిందని పనులు నిలుపుదల చేశామని చెప్పిన అధికారులు గ్రామంలోని 4రీచ్‌లలో భూసేకరణ క్లీరెన్స్ పూర్తి అయిందని పరిహారం తరువాయి అని రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించి నిర్వాసితులకు తెలిపారు. సంవత్సరాలు గడుస్తున్న మొదటి రిజర్వాయర్ నిర్మాణం ఊసే లేకపోగా నేటికీ పరిహారం అందలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలోని కుంటవెల్లి పాడు, కొత్తూరు బిసి కాలనీ, అనంతపురం ముంపు గ్రామాలుగా ప్రకటించిన అధికారులు నిర్వాసిత గ్రామం ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. వారి భూములను స్వాధీనం చేసుకుని ఉపాధి అంశాన్ని వదిలేశారు. రీసెటిల్‌మెంట్ అండ్ రీహేబిలిటేషన్ (ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీని అమలు చేయలేదు. కేవలం భూములకు సంబంధించిన పరిహారాన్నే మరిచారు. నిర్వాసిత గ్రామాల నిర్మాణం గురించి కానీ, వారి ఇళ్లు, చెట్లు, పశు సంపదకు నష్టపరిహారం పంపిణీ జరుగలేదు. పదేళ్ల క్రితం రిజర్వాయర్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేటికి పట్టించుకోకుండా ప్రభుత్వం ద్వారా గ్రామానికి వచ్చే అభివృద్ధి పనులకు ఏకరువు పెట్టి అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రస్తుతం వసతుల లేమితో సతమతమవుతున్నారు. ప్రధానంగా ముంపు గ్రామాల్లో ఇప్పటికీ నివసిస్తున్న వారి గృహాలకు, పశువుల శాలలకు, ఫలసాయం ఇస్తున్న చెట్లకు పరిహారం చెల్లించలేదు. దానిపై గతంలో నీటి పారుదలశాఖ అధికారులు సర్వే చేసినప్పటికీ గ్రామస్థులు సంతృప్తి చెందలేదు. సర్వే కూడా సక్రమంగా జరగలేదని పెదవి విరుస్తున్నారు. దానిపై అధికారులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గ్రామాన్ని వదిలి నిర్వాసిత గ్రామానికి తరలిపోయేందుకు కొత్త గ్రామం నిర్మాణం, స్థలం కేటాయింపు, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సి ఉంది. నియోజకవర్గ శాసనసభ్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ విషయంపై దృష్టి సారించి పడమటి నాయుడు పల్లి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూడాలని, నిర్వాసితులు కోరుతున్నారు.



టిడిపి నేత మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం తాటిచెట్లపాలెం గ్రామానికి చెందిన టిడిపి నేత కాటంగారి వెంకటేశ్వర్లు తండ్రి కాటంగారి శెట్టి మృతి చెందారు. కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం తాటిచెట్ల పాలెంలోని వారి నివాసానికి వెళ్లి శెట్టి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.